## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.09-04-2018.**

## హత్య కేసులో నిందితునకు జీవిత ఖైదు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.66/2017 సెక్షన్ 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన సూడాన్ దేశానికి చెందిన అల్లాడీన్ ఇబ్రహీమ్ హమీద్ మహమద్(22)కు ఈ రోజు అనగా ది.09.04.2018న 7వ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్టుకు చెందిన కేసును ఇంచార్జ్ 12వ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి గారు నిందితునకు జీవిత ఖైదు మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే..సూడాను దేశానికి చెందిన మహమద్ ఎలగ్‌బా అబ్దుల్ గబ్బార్ హుస్సేన్ ఓసామా(మృతుడు) అను అతు ఇబ్రహీం పట్నంలోని నోవా ఇంజనీరింగ్ కాలేజీలో 2 సంవత్సరం చదువుచుండగా నిందితుడు అయిన అల్లాడీన్ ఇబ్రహీమ్ హమీద్ మహమద్ అదే కాలేజీలో ఇంజనీరింగ్ 2 సంవత్సరం చదువుచున్నట్లు మృతుని దగ్గర రూ.16,000 అప్పుగా నిందితుడు కాలేజీఫీజు, రూము రెంట్ నిమిత్తం 2016 సంవత్సరం సెప్టెంబర్ నెలలో తీసుకున్నాడు. మృతుడు నిందితుడుని ఎన్ని సార్లు డబ్బులు అడిగినా ఇవ్వలేదు ది.30.01.2017వ తేది రాత్రి సుమారు 12.00 గంటలకు నిందితుని రూముకు వెళ్ళి మృతుడు తన డబ్బులు విషయమై గట్టిగా అడగగా నిందితుడు  కోపంతో నిదరపోతున్న నన్ను లేపి నానిదలకు బంగం కలిగిస్తావా అని వంట గదిలోని చాకు తీసుకుని మృతుడిని గుండెలపై బలంగా పోడవగా మృతుడు రక్తం కారుచుండగా ప్రక్కరూములో ఉన్న తన స్నేహితులు అయిన అబ్దుల్ మహమద్ బద్రుద్దీన్, ఒసామా, సైపుద్దీన్‌ల వద్దకు వెళ్ళిగా ఏమైనది అని వారు అడగగా తనకు రావలసిన డబ్బులు విషయం అలాడీన్ ఇబ్రహీమ్ హమీద్ మహమద్‌ను అడుగగా తనను చాకుతో అల్లాడీన్ పోడుచినట్లు చెప్పి క్రింద పడిపోగా అతని స్నేహితులైనటువంటి అబ్దుల్ మహమద్ బద్రుద్దీన్, ఒసామా, సైపుద్దీన్‌లు వెంటనే నిమ్రా హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళగా హాస్పటల్ వారు గొల్లపూడి ఆంద్రా హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళమని చెప్పగా ఆంధ్రా హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళి జాయిన్ చేయగా డాక్టరుగారు మహమద్ ఎలగ్‌బా అబ్దుల్ గబ్బార్ హుస్సేన్ ఓసామాను పరిక్షించగా చనిపోయినట్లు చెప్పడం జరిగింది. ఈ క్రమంలో అబ్దుల్ మహమద్ బద్రుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఆర్.శ్రీను గారు కేసు నమోదు చేయగా ఇనెస్పెక్టర్ శ్రీ ఛావాన్‌గారు కేసును దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన సూడాన్ దేశానికి చెందిన అల్లాడీన్ ఇబ్రహీమ్ హమీద్ మహమద్(22)పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ లామ్ చిన్న ఇజ్రయిల్ గారు మరియు గడ్డ రాజేశ్వర రావు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 7వ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ కోర్టుకు చెందిన కేసును ఇంచార్జ్ గారైన 12వ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి శ్రీ టి.వేణుగోపాల రావు గారు ఈ రోజు అనగా ది.09.04.2018న నిందితునకు జీవిత ఖైదు మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---